క్లుప్తంగా

అవగాహనతో అగ్ని ప్రమాదాల నివారణ


అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

గోదావరిఖనిటౌన్: అవగాహనతోనే అగ్ని ప్రమాదాలు నివారించవచ్చని గోదావరిఖని అగ్నిమాపక అధికారి లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక శారదానగర్‌లోని ప్రభుత్వ బాలికల కళాశాల విద్యార్థినులకు అగ్నిమాపక సిబ్బంది బుధవారం అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో వాటిని ఎలా నివారించాలో ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డి.కల్పన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి దామెరకొండ శంకర్, అధ్యాపకులు, అగ్నిమాపక సిబ్బంది రమేశ్, బాణయ్య, శ్రీనివాస్, రాజు, వివేకానంద పాల్గొన్నారు.

అభివృద్ధే ఎమ్మెల్యే లక్ష్యం

గోదావరిఖని: రామగుండం పారిశ్రామిక ప్రాంతం అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ అంకిత భావంతో ముందుకు సాగుతున్నారని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ అన్నారు. నగరంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యేను విమర్శిస్తే ఊరుకోబోమన్నారు. సింగరేణి, ఎన్టీపీసీ కాంట్రాక్టు ఉద్యోగాల్లో అవినీతి జరిగిందని బీఆర్‌ఎస్ నాయకుడు కౌశిక్ హరి చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో నాయకులు గుండేటి రాజేశ్, అనుమ సత్యనారాయణ, ఆడెపు రవి, గుండేటి శంకర్, అల్లి శంకర్, మాటేటి సతీశ్ పాల్గొన్నారు.

పాడి పెంపకంపై దృష్టిసారించాలి

ధర్మారం: కృత్రిమ గర్భధారణతో మేలు జాతి ఆడదూడలు జన్మిస్తాయని, రైతులు వ్యవసాయంతో పాటు పాడిపశువుల పెంపకంపై దృష్టిసారించాలని పశువైద్యాధికారి అజయ్‌కుమార్ సూచించారు. కరీంనగర్ పశుగణాభివృద్ధి సంస్థ సూపర్‌వైజర్ రాఘవ ఆధ్వర్యంలో మండలంలోని పెర్కపల్లిలో బుధవారం కృత్రిమ గర్భధారణ ద్వారా జన్మించిన దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పాడిరైతులకు దూడ పెంపకంపై అవగాహన కల్పించారు. నట్టల నివారణ మందులు, మినరల్ మిక్చర్ పొడర్లను రైతులకు అందించారు. గోపాలమిత్రలు తిరుమల రాజేశం, వెంకటేశం, మల్లేశం, పాడి రైతులు పాల్గొన్నారు.

మంత్రిపై ఆరోపణలు చేస్తే ఊరుకోం


మాట్లాడుతున్న తోట్ల తిరుపతియాదవ్

రామగిరి: మంథని నియోజకవర్గంతో పాటు రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబుపై జెడ్పీ మాజీ చైర్మన్ పుట్ట మధు ఇష్టారీతిన మాట్లాడితే ఊరుకోబోమని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్ అన్నారు. సెంటినరీకాలనీ శ్రీపాదభవన్‌లో బుధవారం పట్టణ అధ్యక్షుడు కాటం సత్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ నాయకుడిపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రొడ్డ బాపన్న, నాయకులు మైదం వరప్రసాద్, తోట చంద్రయ్య, ఎల్లె రామ్మూర్తి, బర్ల శ్రీనివాస్, చిందం మహేశ్, గణపతి, గాజుల శ్రీనివాస్, ముస్త్యాల శ్రీనివాస్, కొమురయ్య, తులసీరాం, సదానందం, పోచం, అవినాష్, బంక్ మల్లేశ్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం


కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎంపీడీవో శశికళ, ఎమ్మెల్యే సతీమణి మనాలీఠాకూర్

పాలకుర్తి: మండల పరిధిలోని ఈసాలతక్కళ్ళపల్లి, గుడిపల్లి గ్రామాల్లో మేడిపల్లి సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఎంపీడీవో శశికళ, ఎమ్మెల్యే సతీమణి మనాలీఠాకూర్ ప్రారంభించారు. తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ పోచయ్య, కార్యదర్శి నారాయణ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, శివయ్య, నగేష్, రాజు, మల్లేశం పాల్గొన్నారు.

బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధనకు కృషి చేయాలి

- కార్పొరేట్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్టు విభాగం జీఎం ఎ.మనోహర్


మాట్లాడుతున్న జీఎం ఎ.మనోహర్

రామగిరి: బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనకు సమష్టిగా కృషి చేయాలని కార్పొరేట్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్టు విభాగం జీఎం ఎ.మనోహర్ అన్నారు. జీఎం కార్యాలయంలో సంబంధిత అధికారులతో బుధవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యం, ప్రణాళికలు, బొగ్గు ఉత్పత్తి, రవాణా ఓబీ (మట్టి వెలికితీత) తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఆయా భూగర్భ, ఉపరితల గనులకు కావాల్సిన యంత్రాలు, యంత్ర సామగ్రి, పనిముట్లు, సదుపాయాలపై సలహాలు, సూచనలు చేశారు. ఆర్జీ–3, ఓసీపీ, ప్లానింగ్ అండ్ ప్రాజెక్టు జీఎంలు నరేంద్ర సుధాకర్‌రావు, డీవీఎస్ సూర్య నారాయణరాజు, సాయిబాబా, ఐఈడీ ఏజీఎం సీ.హెచ్.వెంకయ్య, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్ బాబు, ఎస్వోటూ జీఎంలు జి.రఘుపతి, బి.సత్య నారాయణ, ప్రాజెక్టు అధికారులు కె.నాగేశ్వర్‌రావు, జె.రాజశేఖర్ పాల్గొన్నారు.

మాకు కుట్టుమిషన్లు వద్దు.. డబ్బులు ఇప్పించండి


ఆందోళన చేస్తున్న మహిళలు

సుల్తానాబాద్/సుల్తానాబాద్‌రూరల్: కుట్టుమిషన్లు ఇప్పిస్తామని తమ వద్ద నుంచి ఓ మహిళ డబ్బులు వసూలు చేసి మూడేళ్లయినా ఇవ్వకుండా మోసం చేసిందని మహిళలు ఆందోళన చేశారు. సుల్తానాబాద్ మండలంలోని మియాపూర్, చిన్నకల్వల, సుద్దాల, మంచిరామి, కనుకుల గ్రామాలతో పాటు వీణవంక మండలంలోని మామిడాలపల్లి, వీణవంక గ్రామాలకు చెందిన మహిళలు బుధవారం పెద్ద ఎత్తున స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలివచ్చారు. ఓ స్వచ్ఛంద సంస్థ పేరున ఒక్కొక్కరి వద్ద రూ.900 వసూలు చేసినట్లు మహిళలు తెలిపారు. సుల్తానాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో 3నెలల పాటు ఉచితంగా కుట్టుమిషన్ శిక్షణ శిబిరాన్ని మహిళలకు ఆ స్వచ్ఛంద సంస్థ నిర్వహించింది. అనంతరం రూ.900 చెల్లిస్తే ప్రతీ మహిళకు కుట్టు మిషన్ ఉచితంగా అందిస్తామని చెప్పడంతో డబ్బులు చెల్లించామని మహిళలు పేర్కొన్నారు. మూడేళ్లుగా ఎదురుచూస్తున్న వారికి మిషన్లు ఇవ్వలేదు. దీంతో వారు డబ్బులు తిరిగి ఇవ్వాలని పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. పోలీసులు ఆ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులతో మాట్లాడారు. డబ్బులు చెల్లించాలని సూచించడంతో గురువారం వచ్చి ఇస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమింపజేసి మహిళలు గ్రామాలకు తరలివెళ్లారు. పలు గ్రామాల మహిళలు రజిత, మల్లమ్మ, ఎల్లమ్మ, సుజాత, స్వరూప, కవిత, రేణుకతో సహా 100 మంది మహిళలు పాల్గొన్నారు. గ్రామాల ప్రజలు స్కీములు, ఉచితాలను నమ్మి మోసపోవద్దని సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్‌కుమార్ సూచించారు. ఇలాంటివి జరిగితే వెంటనే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

మహిళలు స్వయంకృషితో ఎదగాలి


అలివేణిని సన్మానిస్తున్న శోభారాణి

రామగిరి: మహిళలు స్వయంకృషితో ఎదిగి ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆర్జీ–3 ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి అన్నారు. సెంటినరీకాలనీ మార్కెట్ చౌరస్తాలో బుద్దుల శోభారాణికి చెందిన బ్యూటీపార్లర్‌ను బుధవారం ఆమె ప్రారంభించారు. ప్రతీ మహిళ ఇతరులపై ఆధారపడకుండా ఆర్థికాభివృద్ధి సాధించి కుటుంబానికి అండగా నిలవాలన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్, పన్నూర్, రత్నాపూర్ మాజీ సర్పంచ్‌లు అల్లం పద్మ, పల్లె ప్రతిమ, మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, సేవా సెక్రటరీ మల్లేశ్వరి, రొడ్డ బాపన్న, రాధారెడ్డి, తీగల సమ్మయ్య, బుద్దుల తిరుపతియాదవ్ పాల్గొన్నారు.

ఆలయాల్లో సత్యనారాయణ వ్రతం


సత్యనారాయణ వ్రతం చేస్తున్న భక్తులు

సుల్తానాబాద్: పట్టణంలోని శివాలయం, సాంబశివాలయం, గుడిమిట్ట పల్లిలో ఉన్న పురాతన శివాలయం, శంభుని ఆలయాలలో కార్తీకమాసం సందర్భంగా సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. బుధవారం వేకువజామున శివుడికి అభిషేకం నిర్వహించడంతోపాటు పలు రకాల పండ్లతో రుద్రాభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారితో పాటు శివుడి ఆకారంలో పలు రకాల రంగులు చేసి దీపాలను శివుడి ఆకారంలో ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు కొమురవెల్లి భాస్కర్, పూజారులు మహేశ్, రమేశ్, సీనియర్ జర్నలిస్టులు సామల హరికృష్ణ, సాదుల సుగుణాకర్, వ్యాపారవేత్తలు అశోక్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి నిధులు కేటాయించాలి


వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ధర్మారం: మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ భవనం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరీ చేయాలని ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్‌కు అంబేద్కర్ సంఘం సభ్యులు వినతిపత్రం అందించారు. కొన్నేళ్ల క్రితం నిర్మించిన భవనానికి ప్రహరీ లేకపోవటంతో అస్తవ్యస్తంగా మారిందని, ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. స్పందించిన లక్ష్మణ్‌కుమార్ ప్రహరీ నిర్మాణానికి రూ.5లక్షలు కేటాయిస్తూ త్వరలోనే ప్రొసీడింగ్ కాపీ అందిస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, అంబేద్కర్ సంఘం మండల మాజీ అధ్యక్షుడు కాంపెల్లి రాజేశం, సంఘం సభ్యులు కొత్తూరి మల్లేశం, రాజేశం, బొల్లి అరుణ్, ముల్కల రవి పాల్గొన్నారు.

ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా యాదగిరిగౌడ్



జ్యోతినగర్: ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బందారపు యాదగిరిగౌడ్‌ను నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణ కాలనీలోని విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరిగౌడ్‌ను మంగళవారం సికింద్రాబాద్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కంది రవీందర్‌రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు అంజా రెడ్డి, జనరల్ సెక్రెటరీ తిరుపతిరెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అదర్ సండే సమ్మారావు, సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర నాయకులు రామచంద్రారెడ్డి యాదగిరిగౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

డివిజన్‌లో తాగునీటి సంపు నిర్మాణ పనులు ప్రారంభం


పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ సతీశ్‌కుమార్

రామగుండం: కార్పొరేషన్ 20వ డివిజన్ పరిధిలో ఎట్టకేలకు తాగునీటి సంపు నిర్మాణ పనులను బుధవారం కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ ప్రారంభించారు. ఇప్పటివరకు ఎత్తయిన ప్రాంతంలో ఉన్న భరత్‌నగర్, ఎస్టీ కాలనీ, తబితా ఆశ్రమం కాలనీలకు భగీరథ నీరు రాకపోవడంతో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండేది. ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్‌కు విన్నవించగా పాత ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో సంపు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు, కమిషనర్, మేయర్‌కు కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు.

ట్రినిటిలో క్రీడాపోటీలు


కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని ట్రినిటి ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్‌లో విద్యార్థులు పలు క్రీడాపోటీల్లో పాల్గొన్నారు. బుధవారం సాగిన కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్ పోటీలను మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి పర్యవేక్షించారు. ఈ పోటీలు గురువారం ముగుస్తాయని ప్రిన్సిపాల్ తెలిపారు.

వంద పడకల ఈఎస్‌ఐ ఆస్పత్రి నిర్మించాలి

జ్యోతినగర్: గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో 100 పడకల ఈఎస్‌ఐ ఆస్పత్రిని వెంటనే నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య డిమాండ్ చేశారు. ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్‌లో సీపీఎం మూడో మహాసభల సందర్భంగా బుధవారం పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించాలని కోరారు. 23న ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు లేబర్ గేట్ ఏరియాలో భారీ ప్రదర్శన, అనంతరం మేడిపల్లి సెంటర్‌లో బహిరంగ సభ జరగనుందని తెలిపారు. బహిరంగ సభకు పార్టీ, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం 3వ మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షుడు నాంసాని శంకర్, ప్రధాన కార్యదర్శి ఎం.రామాచారి, కోశాధికారి ఎస్.బిక్షపతి, నాయకులు గీట్ల లక్ష్మారెడ్డి, మల్లేశ్, శంకర్, సాంబయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సోషల్ ఆడిట్ సమావేశం

సుల్తానాబాద్: ఎంపీడీవో కార్యాలయంలో 14వ తేదీన ఈజీఎస్ సోషల్ ఆడిట్ సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు తెలిపారు. గ్రామాల్లో సోషల్ ఆడిట్ పూర్తి కావడంతో సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

సంక్షిప్త వార్తలు

• పరామర్శ

జ్యోతినగర్: ఎన్టీపీసీ ఎన్సీసీ సభ్యుడు, ఐఎన్టీయూసీ జాతీయ సీనియర్ కార్యదర్శి బాబర్ సలీంపాషా అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చేరారు. కాగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పరామర్శించారు. ఎన్టీపీసీ రామగుండం పీటీఎస్‌లోని ఆయన నివాసంలో అస్వస్థతకు గురికాగా చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ఓ ఆస్పత్రిలో చేరారు. బుధవారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆస్పత్రిలో బాబర్‌ను కలిసి పరామర్శించారు.

• మహిళా గ్రూపు సభ్యుల ఆందోళన

ఎలిగేడు: మండలంలోని శివపల్లికి చెందిన వీవోలో డబ్బులు మాయం చేసిన సీఏపై విచారణ జరగకుండా అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని మహిళలు ఆందోళనకు దిగారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం ఎదుట బుధవారం ఆందోళన చేపట్టారు. తమ గ్రూపు డబ్బులు తమకు తెలియకుండా తీసుకున్న సీఏలను వెంటనే సస్పెండ్ చేయాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని మహిళా సంఘ సభ్యులు తెలిపారు.

• నేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదిత్య అనఘా మల్టీ స్టేట్ క్రెడిట్ కార్పొరేషన్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో 14న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజ తెలిపారు. సంబంధిత కంపెనీలో ఆఫీసర్, సీనియర్ ఆఫీసర్, అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్, బ్రాంచి మేనేజర్ పోస్టులకు గురువారం ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు 2020–2024లో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలని సూచించారు. టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ డాక్టర్ జి.సుబ్బారావు, మెంటర్ పి.ఉషారాణి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 98497 40479 నంబర్‌కు కాల్ చేయాలని కోరారు.

• టాస్క్ శిక్షణ యువతకు ఉపయోగం

పెద్దపల్లిరూరల్: జిల్లా కేంద్రమైన పెద్దపల్లిలో టాస్క్ సెంటర్ ఏర్పాటు చేయడం సంతోషకరమని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కాలేజీ ప్లేస్‌మెంట్ ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు, టాస్క్ ఇన్‌చార్జి శ్రీధర్ అన్నారు. టాస్క్ సెంటర్‌లో రీజినల్ డైరెక్టర్ గంగాధర్, జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కౌసల్యసింగ్, ట్రేనింగ్ ఆఫీసర్ శ్రీనివాస్‌ను బుధవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ ప్రాంత యువత సులువుగా ఉద్యోగావకాశాలు పొందేందుకు ఈ టాస్క్ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. ఇందుకు తమ కళాశాల తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు.

• లఘుచిత్రం పోటీ విజేతలకు బహుమతి

గోదావరిఖనిటౌన్: నియర్ అండ్ డియర్ ఫ్రెండ్లీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రామగుండం ట్రస్మా సహకారంతో ఇటీవల నిర్వహించిన లఘుచిత్రం పోటీల్లో గెలుపొందిన బృందానికి బహుమతి అందజేశారు. స్థానిక మార్కండేయకాలనీలోని రెయిన్‌బో పాఠశాలలో ఏర్పాటు చేసిన బహుమతి ప్రదానోత్సవంలో పలు లఘు చిత్రాలను ప్రదర్శించారు. కాగా మట్టిలో మాణిక్యం ప్రథమ బహుమతి, అక్షర ద్వితీయ, విద్య తృతీయ బహుమతులు, నగదు గెలుచుకున్నాయి.

• కుటుంబ వివరాలు సమగ్రంగా సేకరించాలి

జూలపల్లి: సమగ్ర సర్వేలో ఎన్యుమరేటర్లు కుటుంబ వివరాలను సమగ్రంగా సేకరించాలని మండల ప్రత్యేకాధికారి, జిల్లా పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి బి.శంకర్ సూచించారు. మండలంలోని తేలుకుంటలో నిర్వహిస్తున్న సర్వేను బుధవారం ఆయన పరిశీలించారు. జూలపల్లిలో ఎంపీడీవో పద్మజ, ఎంపీవో అనిల్‌రెడ్డి సర్వేను పరిశీలించారు.

ఎలిగేడు: మండలంలోని 12 గ్రామాల్లో జరుగుతున్న సర్వేలో 548 కుటుంబాల వివరాలు నమోదు చేశామని ఎంపీడీవో భాస్కర్‌రావు తెలిపారు.



రామగిరి: మండలంలోని లద్నాపూర్ గ్రామంలో సుమారు 25రోజుల క్రితం మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మతు కోసం గుంత తవ్వి వదిలేశారు. గుంత పూడ్చాలని అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని, వెంటనే గుంత పూడ్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఎలాంటి ప్రమాదం జరగకముందే గుంత పూడ్చివేయాలని డిమాండ్ చేశారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

పనిచేసే ఉద్యోగులకు తగిన గుర్తింపు


బహుమతి అందజేస్తున్న డీజీఎం పర్సనల్ అనిల్‌కుమార్

గోదావరిఖని: సంస్థ కోసం పనిచేసే వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందని పర్సనల్ డీజీఎం అనిల్‌కుమార్ అన్నారు. పర్సనల్ విభాగం ఉద్యోగి జి.దేవేందర్‌ను గురువారం ఆయన సన్మానించారు. ఉద్యోగుల అత్యుత్తమ పనితీరు, పనిలో నైపుణ్యం కేటగిరీ కింద క్యాష్ అవార్డు, బహుమతి అందించారు. ఉద్యోగుల నుంచి ఒక్క ఫిర్యాదు లేకుండా అదనంగా పనిచేయడం అభినందనీయమన్నారు. డీవైపీఎం వేణుగోపాల్, పర్సనల్ విభాగం ఉద్యోగులు శివశంకర్, సత్యనారాయణ, రాజగోపాల్‌రెడ్డి, మౌనిక, దేవారెడ్డి, సురేష్, సమత పాల్గొన్నారు.

సీఎస్సార్ నిధుల వినియోగంపై వీడియో కాన్ఫరెన్స్


వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్జీ–2 ఏరియా అధికారులు

గోదావరిఖని: సీఎస్సార్ నిధుల వినియోగంపై గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల అధికారులతో మాట్లాడారు. ఆర్జీ–1, 2 ఏరియాల్లో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల వినియోగం, చేపట్టిన పనుల పురోగతిపై డైరెక్టర్ జి.వెంకటేశ్వర్‌రెడ్డి పర్సనల్ జీఎం జెన్నెడేట్ నికోలస్ దిశానిర్దేశం చేశారు. 2022–23 నుంచి 2024–25 వరకు మంజూరైన సీఎస్సార్ ప్రాజెక్టుల ప్రస్తుత స్థితి తదితర వివరాలను అన్ని ఏరియాల అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీఎస్సార్‌పై కేటాయించిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆర్జీ–1 ఏరియాలో జీఎం లలిత్‌కుమార్, డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, రవీందర్‌రెడ్డి, ఆర్జీ–2 ఏరియాలో ఎస్వోటూ జీఎం ఎం.రాముడు, డీజీఎం పర్సనల్ ఎస్.అనిల్‌కుమార్, సివిల్ డీజీఎం ధనుంజయ, ఫైనాన్స్ అధికారి నితిన్ కుమార్ పాల్గొన్నారు.

ఉద్యోగుల కుటుంబాలకు చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న జీఎం నరేంద్ర సుధాకర్‌రావు

రామగిరి: ఆర్జీ–3 ఏరియా ఓసీపీ–2 గని ప్రమాదంలో మరణించిన ఉప్పుల వెంకటేశ్వర్లు, గాదం విద్యాసాగర్ కుటుంబాలకు బుధవారం రూ.20లక్షల మ్యాచింగ్ గ్రాంట్ చెక్కును ఆర్జీ–3 జీఎం కార్యాలయంలో జీఎం ఎన్.సుధాకర్‌రావు అందజేశారు. సింగరేణి ఉద్యోగులు చందా రూపంలో వచ్చిన రూ.10లక్షలకు అదనంగా మ్యాచింగ్ గ్రాంట్ రూపంలో రూ.10లక్షలు సింగరేణి సంస్థ అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం జి.రఘుపతి, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి జి.శ్రీనివాస్ రావు, ఇన్‌చార్జి పర్సనల్ విభాగాధిపతి గుర్రం శ్రీహరి, సంక్షేమాధికారి మురళి పాల్గొన్నారు.

అపోహలు వీడండి.. అవయవదానం చేయండి


డోనర్ కార్డ్స్ చూపుతున్న సింగరేణి ఉద్యోగులు

యైటింక్లయిన్‌కాలనీ: ప్రతి ఒక్కరూ అపోహలు వీడి నేత్ర, శరీర, అవయవ దానం చేయాలని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి కోరారు. సదాశయ ఫౌండేషన్ స్ఫూర్తి ప్రదాత కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆర్జీ–2ఏరియా ఎంవీటీసీ శిక్షణ కేంద్రంలో నేత్ర, శరీర, అవయవ దానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 40మంది సింగరేణి ఉద్యోగులు నేత్ర, శరీర అవయవ దానాలకు ముందుకు రాగా వారికి డోనర్ కార్డులు అందజేసి అభినందించారు. ఎస్ఎంఎస్ ప్లాంట్ పీవో రమేశ్, ఫౌండేషన్ సభ్యులు రామకృష్ణారెడ్డి, శంకర్, వెంకటస్వామి, సాంబయ్య, తిరుపతి పాల్గొన్నారు.

మధుమేహంపై అవగాహన

రామగిరి: ఏపీఏ గనిలో బుధవారం అంతర్జాతీయ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం ఏరియా ఆసుపత్రి డాక్టర్ పద్మ కార్మికులకు అవగాహన కల్పించారు. మేనేజర్ జనార్దన్, భద్రత అధికారి రమేశ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి రోడ్ అన్నపూర్ణకాలనీ రోడ్డుపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. అన్నపూర్ణకాలనీకి చెందిన శ్రీనివాస్ తన బైక్‌పై వస్తుండగా మేడిపల్లి రోడ్డులో ఆగి ఉన్న వ్యాన్‌ను ఢీకొన్నాడు. ఈ ఘటనలో శ్రీనివాస్‌కు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తీసుకెళ్లారు.

మహిళల భద్రతపై అవగాహన

గోదావరిఖనిటౌన్: స్థానిక చంద్రశేఖర్‌నగర్‌లోని గుడ్ మార్నింగ్ పాఠశాలలో బుధవారం షీటీం సభ్యులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షీటీం సభ్యురాలు స్నేహలత మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు.

విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలి

పెద్దపల్లిరూరల్: బాసర ట్రిపుల్‌ఐటీలో చదువుతున్న స్వాతిప్రియ హాస్టల్‌లో ఆత్మహత్యకు పాల్పడిన విషయం విదితమే. ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ డిమాండ్ చేశారు. పెద్దపల్లిలో బుధవారం బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందన్న విషయం తెలియగానే వెళ్లిన ఏబీవీపీ నాయకులపై యూనివర్సిటీ అధికారులు ప్రైవేట్ వ్యక్తులతో దాడులకు దిగడంపై నిరసన వ్యక్తం చేశారు. నాయకులు ప్రవీణ్, దినేశ్, అరవింద్, గణేశ్, వినయ్, విక్రాంత్, సాయి, అరవింద, బన్నీ పాల్గొన్నారు.